# ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ.

పత్రికా ప్రకటన                                                  ది.19.07.2022.

**పదవీ విరమణ చేసిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు**

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ ది. 03.07.2022వ తేదీన శ్రీ  దాసరి ధర్మరాజు, (హెచ్.జి. నెం 164) గారు పదవీ విరమణ చేసినారు, వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా  రూ. 5 లక్షల నగదు చెక్కును  ది. 19.07.2022వ తేదీన పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి చేతులమీదుగా అందజేయటమైనది.

ఈ కార్యక్రమంలో  హోంగార్డు ఆర్.ఐ. శ్రీ కృష్ణ గారు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

★★★